క్లుప్తంగా

కూలిన స్లాబ్ సెల్లార్.. తప్పిన ప్రమాదం



పరకాల: పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల మాధవ జ్యువెల్లర్ షాపు స్లాబ్‌కు మరమ్మతులు చేస్తుండగా స్లాబ్ సెల్లర్ ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో షాపునకు వచ్చిన వినియోగదారులు బయటకు వెల్లడంతో పెనుప్రమాదం తప్పింది. షాపులోని కౌంటర్, అద్దాలు ధ్వంసమయ్యాయి.

'గృహలక్ష్మి'కి 872 దరఖాస్తులు



పరకాల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకానికి స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకుగాను బుధవారం ఒకే రోజు 707 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు. ప్రభుత్వం గడువు నిర్ణయించడంతో దరఖాస్తుదారులు బారులుదీరడంతో రెండు కౌంటర్‌లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో మొత్తం 872 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

వాహనాల తనిఖీలు



శాయంపేట : మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద రూరల్ సీఐ మల్లేష్, స్థానిక ఎస్సై దేవేందర్ బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటిస్తూ వాహనాన్ని నడుపాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ ద్విచక్ర వాహనాదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. సరియైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



కమలాపూర్: మండలంలోని పంగిడిపల్లికి చెందిన అడ్డగట్ల ప్రమీలకు చెందిన ఆవు బుధవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. బాధితురాలు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమీల వ్యవసాయ భూమి పక్కనే ఆవు పచ్చిక మేస్తుంది. ఈ క్రమంలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రమాదవశాత్తు తగటడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన ఆవు విలువ రూ.40 వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితురాలు వేడుకున్నారు.

యువతను మోసం చేసిన బీఆర్ఎస్

ఆత్మకూరు: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ విమర్శించారు. మండలంలోని గుడెప్పాడ్‌లో బుధవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నిరుద్యోగులకు, యువతకు చేసిందేమిలేదన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో మాట తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రజనీకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్, ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి



ధర్మసాగర్: మండలంలోని పశువుల యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని పశువైద్యాధికారి భూమయ్య సూచించారు. దేవునూర్ గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. రైతులు నిర్లక్ష్యం వహించకుండా తమ పశువులకు టీకాలు చేయించుకోవాలని అన్నారు. అనంతరం నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ చిర్ర కవితకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, వీరన్న, సుదర్శన్, గోపాలమిత్ర కుమార్, రాజు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' గడువు పొడిగించండి

శాయంపేట : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పొడగించాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసేందుకు అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫకెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సిగ్నల్ సమస్య ఉండడంతో మీసేవలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రజల సమస్యపై దృష్టి సారించి గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగి రమేష్, గొట్టిముక్కల రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుమన్

ఆత్మకూరు: మద్యం షాపులకు టెండర్ల దరఖాస్తుకు ఇచ్చిన గడువు పేదల గృహలక్ష్మికి ఇవ్వరా అని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహలక్ష్మి దరఖాస్తుల గడువును పెంచాలని కోరుతూ మండల కేంద్రంలో బుధవారం తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు లబ్ధిదారుల భూమి పత్రాలు జత చేయాలని కొర్రీలు పెట్టారని విమర్శించారు. వంశపారంపర్యంగా వచ్చే భూములకు డాక్యుమెంట్లు ఉండవని, ప్రభుత్వం గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల సాంబయ్య, జినుకల అశోక్, గడ్డం స్వామి, గుండాల మల్లస్వామి, మాదాసి కిషోర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరకాల: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పొడగించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. మద్యం టెండర్‌లకు 15 రోజుల గడువు ఇచ్చిన ప్రభుత్వం పేదలకు సంబంధించిన గృహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజులు గడువు ఇవ్వడం అన్యాయం అన్నారు. ఎన్నికల సమీపిస్తుండగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేందుకు గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.



ఆత్మకూరు : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

ఆత్మకూరు: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మోదీ నాయకత్వంలో దేశం ఆర్థిక వ్యవస్థలో ముందుందన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చాక మూడో స్థానానికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మేరా మిట్టి, మేరా దేశ్ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించి, ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరించి దేశరాజధాని ఢిల్లీలో అమృతవనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో హామీలకే పరిమితమైన బీఆర్ఎస్ ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. పరకాల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, మండల అధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి బయ్య పైడి, నాయకులు శ్రావణ్‌కుమార్, వేణు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

ఆత్మకూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పెద్దాపూర్ సర్పంచ్ సావురే కమల అన్నారు. మండలంలోని పెద్దాపూర్‌లో ఎఫ్ఎంఎం సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ శిబిరాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధిని సృష్టించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో శివప్రసాద్, లత, మానస, మధు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శలు.. ఆర్థిక సాయం



పరామర్శిస్తున్న సిరికొండ మధుసూదనాచారి

శాయంపేట : మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన మీనుగు బుచ్చయ్య, కొప్పుల గ్రామానికి చెందిన బగ్గి సాంబయ్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులిర్పంచారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ వంగాల నారాయణరెడ్డి, నాయకులు జనగాం సత్యం, జలుబురి రవీందర్, సామల విజయ్, తోకల సమ్మిరెడ్డి, గౌస్, సంజీవరావు, రాకేష్, రాజ్‌కుమార్, శ్రీను, రాజన్న, సాయికుమార్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.




పరామర్శిస్తున్న గండ్ర జ్యోతి

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్ తండ్రి బగ్గి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి బుధవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ గోలి మాధురి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, నాయకులు సామల మధుసూదన్, దైనంపల్లి సుమన్ ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

శాయంపేట : మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన మునుకుంట్ల రణధీర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా అతనితో 2010–2012 సంవత్సవంలో ఇంటర్మీడియట్ చదువుకున్న స్నేహితులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి వినయ్, శ్రీనివాస్, రంజిత్, రాకేష్ గౌడ్, పెంబర్తి నాగరాజు, రమేష్, కిషోర్, వినయ్, మధుకర్, ప్రశాంత్, నాగరాజు, సతీష్, రాము, రాజేష్, నవీన్, శ్రీకాంత్, సాయినాథ్, సురేష్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాగుర్ల

పరకాల: రాజిపేటకు చెందిన విజయ్‌కుమార్ మృతి చెందగా రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. బీసీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు, ఆర్ఎంపీ, పీఎంపీల జిల్లా అధ్యక్షుడు సంతోష్‌రావు, కిషన్‌రావు పాల్గొన్నారు.

'మహాధర్నా'కు తరలిరావాలి

కమలాపూర్: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన ఆయా జిల్లా కేంద్రాల్లో నిర్వహించతలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుడు ముత్యాల రఘుపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం భోజన విరామ సమయంలో ధర్నా, ర్యాలీ కరపత్రాలు, వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశల వారి కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 12 వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా, ర్యాలీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు సంజీవరెడ్డి, గొడిశాల రమేష్, తిరునహరి శ్రీనివాస్, చంద్రగిరి లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కాశీరాం, శ్రీధర్‌రెడ్డి, రాహుల్‌కుమార్, నర్సింహస్వామి, ఉషారాణి, అరుణ, సువర్ణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రమాదకరంగా పాఠశాల భవనం



పెచ్చులు ఊడుతున్న పాఠశాల భవనం పైకప్పు

దామెర: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ భవనంపై కప్పు పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షానికి భవనం పైభాగం తడిసి పెచ్చులు ఊడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. విద్యార్థులు పాఠశాలలో ఉండే సమయంలో కుప్పకూలితే భారీ ప్రమాదం జరుగుతుందని తెలిపారు. చిన్నపాటి వర్షానికి మరుగుదొడ్లు కనిపించకుండా మునిగిపోతున్నాయని, విదార్థులు ఆరుబయటికి వెళ్లాల్సి వస్తుందన్నారు. వర్షాల కారణంగా పాఠశాల ఆవరణ చెరువుఉను తలపిస్తుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని భవనానికి మరమ్మతులు చేయడంతో పాటు పాఠశాల ఆవరణలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించాలని వారు కోరారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

శాయంపేట : ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని సబ్ పోస్ట్‌మాస్టర్ గంగిశెట్టి జీవన్‌రావు కోరారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, డీటీ భద్రునాయక్, సర్పంచ్ కందగట్ల రవి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ పోస్ట్‌మాస్టర్ మాట్లాడుతూ తపాల శాఖ ద్వారా రూ. 25కు జెండా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ జెండాను కొనుగోలు చేసి ఇంటిపై ఆవిష్కరించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ స్వతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, మేల్ ఓవర్ జగదీశ్వర్, సంతోష్, వార్డు సభ్యులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



గీసుకొండ: మండలంలోని ప్రజలు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ సుష్మ సూచించారు. బుధవారం వంచనగిరి, బొడ్డుచింతలపల్లి, మనుగొండ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మధుసూదన్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనపై విస్తృత ప్రచారం



గీసుకొండ: మండలంలోని ఎలుకుర్తిహవేలి గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు బుధవారం ప్రచారం చేపట్టారు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పరిపాలన, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్‌విక్రం, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు చొక్కం శ్రీనివాస్, గట్ల భిక్షపతి, బూర నాగరాజు, ఆకులపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మేరా మిట్టి, మేరా దేశ్'

కమలాపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆజాదీకాఅమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరా మిట్టి, మేరా దేశ్ కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల ఆరవణంలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల నుంచి మట్టిని సేకరించి ఎంపీడీఓ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ పల్లవి, ఎంపీఓ విమల, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దామెర: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. అమృత వాటిక కార్యక్రమంలో భాగంగా 75 మొక్కలు నాటారు. అనంతరం ప్రతి గ్రామపంచాయితీ నుంచి రెండు పిడికిళ్ల మట్టిని డీపీఓ కార్యాలయంకు పింపించగా ఆ మట్టిని ఢిల్లీకి పంపనున్నట్లు ఎంపీడీఓ రవీందర్ తెలిపారు. వేడుకల్లో ఎంపీపీ కాగితాల శంకర్, సర్పంచ్‌లు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, గోగుల సత్యనారాయణరెడ్డి, కేతిపల్లి సరోజన, వడ్డెపల్లి శ్రీనివాస్, గురిజాల శ్రీరాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు పోల్సాని శ్రీనివాస్‌రెడ్డి, హింగె బాబురావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దామెర : ముస్త్యాలపల్లి చెరువుకట్టపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్



కమలాపూర్ : మట్టిని సేకరిస్తున్న ప్రజాప్రతినిధులు

'యుద్ధభేరి'ని విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పరకాల / శాయంపేట : కోరుట్లలో ఈ నెల 13 వ తేదీన నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, జిల్లా నాయకుడు బాసాని చంద్రప్రకాశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పరకాల పట్టణంలో మల్లయ్య, శాయంపేట మండల కేంద్రంలో చంద్రశేఖర్‌లు బుధవారం వేర్వేరుగా వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలను ప్రభుత్వం గుర్తించడంలేదని అన్నారు. రాజకీయంగా ఎదిగి హక్కుల సాధన కోసం కలికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ, ఆలె నరేంద్ర, వనం ఝాన్సీరాణి ప్రముఖపాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ తమ మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి ఉద్యమించారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి పద్మశాలీలకు చట్టసభల్లో అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో రాబోవు రోజుల్లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దాసరి భిక్షపతి, నడికూడ మండల అధ్యక్షుడు గాదె శంకరయ్య, మండల ప్రధానకార్యదర్శి దాసి రాజు, యూత్ అధ్యక్షుడు అజయ్ నాయకులు కందగట్ల రవి, వావిలాల వేణుగోపాలప్రసాద్, గుర్రం అశోక్, సామల మల్లయ్య, బాసాని లక్ష్మీనారాయణ, సామల మదుసూధన్, అల్లె రాజీరు, కందగట్ల ప్రకాష్, బూర ఈశ్వరయ్య, అల్లె వీరస్వామి, మామిడి శంకర్‌లింగం, బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, వనం సదానందం, వంగరి సాంబయ్య, బాసాని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కమలాపూర్ : స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రకాశం



ఐనవోలు : వర్క్‌బుక్స్ అందజేస్తున్న సర్పంచ్

కమలాపూర్: మండలంలోని ఉప్పల్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు పూసాల వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్ అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల ప్రకాశం విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌తో పాటు దుస్తులు, స్కూల్‌బ్యాగులు, నోట్‌బుక్కులు, స్టేషనరీ వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఫౌండేషన్ తరపున 15 మంది పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఏడాది దాతలు తోట సాయికిరణ్, ఎలిగేటి రాజా నరేందర్, గూడూరి లక్ష్మీనారాయణ, పూసాల శ్రీనివాస్–ఇందిర, రావుల రమేష్, జక్కుల సదయ్య, గూడూరి శ్రీనివాస్‌తో పాటు దివంగత ఆకినపల్లి రాజశేఖరం–చంద్రకళల కుటుంబ సభ్యుల సహకారంతో 30 మంది పేద విద్యార్థులకు రూ.50 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను అందించినట్లు పేర్కొన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలు: అభ్యాస పుస్తకాలు (వర్క్‌బుక్స్) విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చుంచుకాల లింగారావు అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న వర్క్ బుక్కులను సర్పంచ్ బరిగల ఆరోగ్యం బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన కోసం పిల్లల తల్లిదండ్రులు బుక్కులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించడం సంతోషకరమన్నారు.

బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న సుమన్

పరకాల: నిరుద్యోగ యువతను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్ అన్నారు. యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే ప్రజలను ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గృహలక్ష్మి పథకం అమలు చేసేందుకు సర్కార్ సిద్ధంగా లేదని, కేవలం ఎన్నిక కోసమే ఆ పథకాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారని విమర్శించారు. కేవలం మూడు రోజుల వ్యవదిలో లక్షల మంది లబ్ధిదారులు ఎలా దరఖాస్తు చేసుకుంటారో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మార్త కిరణ్‌గౌడ్, నడికూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమార్, ఇనగాల యువసేన పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్, శిరబోయిన కృష్ణ, రాంప్రసాద్, బాసాని సుమన్, ఫిరోజ్ మీర్జా, చెంగల్ రావు పాల్గొన్నారు.

13న పరకాలలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

పరకాల: ఈ నెల 13 వ తేదీన పట్టణంలోని శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఝెల్లంకి వీరేష్‌బాబు బుధవారం తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.